




# శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త


## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, సెప్టెంబరు 13, ప్రభాతవార్త :** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి శనివారం సాయంత్రానికి 23227 క్యూసెక్కుల వంతునవరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో 73.130 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 250, ఎన్ఎఫ్‌సికి 400, పెన్నా డెల్టాకు 1000, కండలేరు వరద కాలువకు 0 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 99.916మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

## నూతన కలెక్టర్ కు ఘనమైన స్వాగతం



**నెల్లూరు కలెక్టరేట్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా నూతన కలెక్టర్‌గా హిమాన్షు శుక్లా బాధ్యతలు స్వీకరించారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్ కు విచ్చేసిన కలెక్టర్ హిమాన్షు శుక్లాకు జాయింట్ కలెక్టర్ కార్తీక్, కందుకూరు సబ్ కలెక్టర్ హిమవంశీ, డిఆర్ఓ విజయ్ కుమార్ తదితరులు పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం వేద పండితులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలుకగా, అనంతరం కలెక్టరేట్లోని వారి చాంబర్లో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య హిమాన్షు శుక్లా బాధ్యతలు చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వ సమాచార పౌర సంబంధాల శాఖ(ఐఅండ్‌పిఆర్) డైరెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్న హిమాన్షు శుక్లాను నెల్లూరు జిల్లా కలెక్టర్‌గా ప్రభుత్వం బదిలీ చేసిన విషయం తెలిసిందే.

## కలెక్టర్‌కు స్వాగతం పలికిన జాయింట్ కలెక్టర్ కార్తీక్



**నెల్లూరు కలెక్టరేట్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త** నూతన జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన హిమాన్షు శుక్లాను కలెక్టర్ కార్యాలయంలో తమ చాంబర్లో జిల్లా జాయింట్ కలెక్టర్ కే కార్తీక్ పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు.

## జిల్లా ఎస్పీ బదిలీ


### - నూతన ఎస్పీగా అజితా వేజెండ్ల



**నెల్లూరు క్రైమ్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:** జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్‌ను బదిలీ చేస్తూ ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన స్థానంలో నూతన ఎస్పీగా అజితా వేజెండ్లను జిల్లా ఎస్పీగా బదిలీ చేశారు. తెనాలికి చెందిన అజితా వేజెండ్ల 2015 బ్యాచ్ ఐపీఎస్ అధికారి. ఈమె గ్రేహౌండ్స్ కమాండెంట్‌గా గతంలో పనిచేశారు. ముక్కు సూటిగా వ్యవహరించే అధికారిగా ఈమెకు పేరు ఉంది. జిల్లాలో రౌడీయిజం అదుపు చేయాలని ప్రభుత్వ లక్ష్యంగా ఉన్న నేపథ్యంలో కఠినంగా వ్యవహరించే అధికారిగా పేరొందిన అజితా నియామకంతో జిల్లాలో రౌడీయిజం అదుపులోకి వచ్చే అవకాశం కనిపిస్తోంది. ఈమె నారాయణ విద్యాసంస్థల్లో గతంలో విద్యార్థినిగా ఉండడం కోసమెరుపు.

## లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం

### - రాజీ మార్గమే రాజమార్గం



**కోవూరు, సెప్టెంబరు 13 ప్రభాతవార్త :** పెండింగ్ కేసుల పరిష్కారానికి కోర్టుల చుట్టూ తిరుగుతూ విలువైన కాలాన్ని వృధా చేసుకోకుండా లోక్ అదాలత్ ద్వారా అటువంటి కేసులకు పూర్తిస్థాయిలో పరిష్కారం చేసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి పి. చైతన్య అన్నారు. కోవూరులోని కోర్టు ప్రాంణంలో శనివారం జాతీయ మెగా లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలందరూ లోక్ అదాలత్‌పై పూర్తిస్థాయిలో అవగాహన చేసుకుని సత్వర న్యాయం పొందాలన్నారు. ఈ లోక్ అదాలత్‌లో పరిష్కారం అయ్యే కేసులన్నింటికీ పూర్తిస్థాయిలో చట్టభద్రత కూడా ఉంటుందన్నారు పెండింగ్ కేసుల పరిష్కారానికి కోర్టు చుట్టూ తిరుగుతూ కక్షిదారులు విలువైన కాలాన్ని వృధా చేసుకోకుండా రాజీకి వీలు పడే కేసులను లోక్ అదాలత్‌లో సులువుగా పరిష్కరించుకోవచ్చని అన్నారు. ప్రజలందరూ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకుని రాజీ పడాల్సిన చిన్న చిన్న నేరాలను, బ్యాంక్ లోన్‌లను సామరస్యంగా పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి, కోవూరు లోక్ అదాలత్ ఏజేఎంఎఫ్‌సీ కోర్టు ఇన్‌చార్జి జడ్జి పి. భరద్వాజ్, కోవూరు స్పెషల్ జుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ ఐ.కృష్ణయ్య, లోక్ అదాలత్ సభ్యులు వి.రాంబాబు, పి.వీరేంద్ర, బార్ అసోసియేషన్ అధ్యక్షులు, న్యాయవాదులు, బ్యాంక్ అధికారులు, పోలీస్ శాఖ అధికారులు, కోర్టు సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## పెన్నా పరివాహ ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**సంగం సెప్టెంబర్ 13 ప్రభాతవార్త** పెన్నానది పరివాహ ప్రాంత గ్రామాలైన అన్నారెడ్డిపాళెం పల్లిపాళెం, దువ్వూరు పల్లిపాళెం, సంగం పల్లిపాళెం, అప్రమత్తంగా ఉండాలని సంగం సిఐ వేమారెడ్డి హెచ్చరించారు. సోమశిల జలాశయం నుండి వరద నీటిని విడుదల చేస్తున్నారని అలాగే సంఘం బ్యారేజి వద్ద నుండ మూడు గేట్లు ద్వారా ప్రస్తుతం నీరు వదలి వున్నారని ఆ నీటి ప్రవాహం ఇంకా ఎక్కువ అయ్యే అవకాశం ఉందని ప్రజలు ముందు జాగ్రత్త చర్యలు పాటించాలని అదే విధంగా పశువుల కాపరులు, గొర్రెల కాపరులు, వ్యవసాయ పనులు చేసుకునేవారు, నదిలోనికి వెళ్ళ వద్దని ,ఏదైనా ప్రమాదం సంబవించినట్లు అయితే సంగం ఎస్ఐ సెల్ నెంబర్ 9440796331, సిఐ నెంబర్ 9154305605కి ఫోన్ చేయాలని ఆయన సూచించారు. అలాగే 112కి ఫోన్ చేసి పోలీసు వారికి తెలియజేయాల్సింది అని సిఐ సూచించారు.



# అందరికీ అందుబాటులో ఉంటా
# నూతన కలెక్టర్ హిమాన్షు శుక్లా

- 97వ నెల్లూరు కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరణ
- అపాయింట్మెంట్ అవసరం లేకుండా నన్ను ఎవరైనా కలవచ్చు
- కుటుంబ సమేతంగా నెల్లూరుకి శుక్లా దంపతులు ఘన స్వాగతం పలికిన జిల్లా అధికారం యంత్రాంగం
- నెల్లూరు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా





**నెల్లూరు కలెక్టరేట్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు తీసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. శనివారం సాయంత్రం కలెక్టర్ ఛాంబర్‌లో బాధ్యతలు స్వీకరించారు అనంతరం తిక్కన ప్రాంగణంలోని విలేకరుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ తాను ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తనను కలవాలంటే అపాయింట్మెంట్ల అవసరం లేదని నేరుగా వచ్చి కలవవచ్చు అన్నారు తాను అనేక జిల్లాలలో పనిచేసి నెల్లూరు జిల్లాకు రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు 2013 ఐఎఎస్ బ్యాచ్ కు చెందిన హిమాన్షు శుక్లా, విశాఖపట్నం అసిస్టెంట్ కలెక్టర్‌గా శిక్షణ పూర్తి చేసుకుని మొదటి పోస్టింగ్ తిరుపతి సబ్ కలెక్టర్‌గా పనిచేశానని, అనంతరం టూరిజం డైరెక్టర్‌గా, హ్యాండ్లూమ్స్ టెక్స్టైల్స్ మేనేజింగ్ డైరెక్టర్‌గా, గుంటూరు, పశ్చిమ గోదావరి జిల్లాల జాయింట్ కలెక్టర్‌గా, డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్‌గా పనిచేశానన్నారు. అనంతరం రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులుగా పనిచేస్తూ నెల్లూరు జిల్లాకు నూతన కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టానని వివరించారు 12 సంవత్సరముల నుంచి ప్రభుత్వంలో ఉంటూ ప్రజాసేవలో నిమగ్నమై ఉన్న తనకు నెల్లూరు జిల్లా గురించి పూర్తి వివరాలు తెలుసన్నారు పొట్టి శ్రీరాములు తమకు ఎంతో ఆదర్శమన్నారు. నెల్లూరు జిల్లాలో తనకంటే ముందు ఎంతో పేరు గంచిన పెద్ద ఐఎఎస్ ఆఫీసర్లు పనిచేశారని వారే తమకు ఆదర్శం అన్నారు. అన్ని శాఖలను అధికారులను సమన్వయ పరుచుకుంటూ పొలిటికల్‌ను సమన్వయ పరుచుకుంటూ జిల్లాను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానన్నారు. పత్రికల వారు కూడా తమలో తప్పులు ఉంటే తెలపాలని మంచి పనులు జరిగి ఉంటే దానిని హైలైట్ చేయాలని ఆయన కోరారు. జెసి కార్తీక్ పలు అధికారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

## ఆత్మకూరు గురుకుల పాఠశాలలో విషజ్వరాలపై తక్షణ చర్యలకు మంత్రి ఆదేశం



### ఆత్మకూరుకు కదిలిన వైద్య బృందాలు





**ఆత్మకూరు, సెప్టెంబరు 13, ప్రభాతవార్త :** ఆత్మకూరులోని బాలికల గురుకుల పాఠశాలలో విషజ్వరాల కలకలంపై రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి తక్షణమే స్పందించారు. విషజ్వరాల సమాచారం తెలియగానే మంత్రి అధికారులను అప్రమత్తం చేసి విద్యార్థులకు మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు. ఆత్మకూరు గురుకుల పాఠశాల ఘటనలపై నెల్లూరులోని క్యాంప్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అన్ని స్థాయిల అధికారులతో మంత్రి అత్యవసరంగా గ్రూప్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించి చేపట్టాల్సిన చర్యలపై సూచనలకు ఆదేశాలిచ్చారు. మంత్రి ఆదేశాలతో సమాయత్తమైన వైద్యఆరోగ్య, రెవెన్యూ, పోలీసు అధికారులు ఆత్మకూరు గురుకుల పాఠశాలకు వెళ్ళి ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తున్నారు. ఏ ఒక్క విద్యార్థికి కూడా ఇబ్బంది కలగకఉండా చూడాలని మంత్రి ఆనం అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. ప్రస్తుతం జ్వరాల బారినపడిన విద్యార్థుల ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు సమాచారం. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా జిల్లాలోని అన్ని గురుకుల పాఠశాలలు, హాస్టల్స్ లో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ స్వచ్ఛమైన తాగునీటిని విద్యార్థులకు అందించాలని సూచించారు. విద్యార్థులకు అందించే ఆహారం విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థుల విషయంలో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి ఆనం హెచ్చరించారు. జిల్లా జాయింట్‌కలెక్టర్ కార్తీక్, డిఎంఅండ్‌హెచ్ఓ సుజాత, డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ఓ ఖాదర్‌వలి, ఆర్‌డిఓ పావని, తహసిల్దార్ పద్మజాకుమారి, జిల్లా బిసికార్పోరేషన్ , ఆర్‌డబ్ల్యుఎస్, విద్యాశాఖ, ఐటిడిఎ, గురుకుల పాఠశాలల అధికారులు, జిల్లా ఆసుపత్రి సూపర్నెంట్ డాక్టర్ శేషారత్నం, మున్సిపల్ కమీషనర్ గంగాప్రసాద్, మున్సిపల్ చైర్‌పర్సన్ గోపవరం వెంకటరమణమ్మ, టిడిపి నాయకులు తుమ్మల చంద్రారెడ్డి, పులిమి శైలజారెడ్డి, పిడికిటి వెంకటేశ్వర్లు , కౌన్సిలర్ శివకోటారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమోన్మాది ఘాతుకం..

### - ప్రియురాలిని కత్తితో పొడిచి హత్య.. - నెల్లూరులో సంచలనం





**నెల్లూరు క్రైమ్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త :** కళాశాలలో కలుసుకున్నారు. ఒకరినొకరు ఇష్టపడ్డారు. ఆపై ప్రేమించుకున్నారు. తను నమ్మి ప్రేమించినవాడే సర్వస్వం అని నమ్మింది.. చివరికి అతని కత్తి పోటుకే బలైంది. నెల్లూరు నగరంలో ప్రేమోన్మాది చేతిలో ఓ యువతి జీవితం బలైపోయింది. శనివారం తెల్లవారుజామున నగరంలోని పోస్టల్ కాలనీలో చోటు చేసుకున్న సంఘటన సంచలనంగా మారింది. పోలీసుల కథనంతో పాటు సేకరించిన సమాచారం మేరకు.. బుచ్చిరెడ్డి పాలెం మండలం పెనుబల్లి గ్రామానికి చెందిన గిరిబాబు, శ్రీ లక్ష్మి దంపతులకు మైథిలి ప్రియ (23), సాహితిలు ఇద్దరు సంతానం. వీరిలో మైథిలి ప్రియ వెంకటాచలం మండలంలోని ఓ ఫార్మసీ కళాశాలలో బి ఫార్మసీ ఈ ఏడాది పూర్తి చేశారు. ప్రస్తుతం ఆమె బెంగళూరులో ఎమ్మెన్సీ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నారు. సాహితి గూడూరులోని విద్యాసంస్థలో ఇంజనీరింగ్ చదువుతూ స్థానిక పోస్టల్ కాలనీలో రూములో అద్దెకు ఉంటున్నారు. అదే గదికి ఎదురుగా అద్దెకు ఉంటున్న బుచ్చిరెడ్డిపాలెం మండలం మినగల్లు గ్రామానికి చెందిన నిఖిల్, మైథిలి ప్రియలు ఒకే కళాశాలలో చదువుతున్న సమయం లో ఒకరినొకరు ఇష్టపడి ప్రేమించుకున్నారు. 6 తేదీ మైథిలి పుట్టినరోజు కావడంతో నెల్లూరు లోని తన చెల్లెలి గదికి వచ్చారు. అక్కడే కుటుంబ సభ్యులతో కలిసి పుట్టినరోజు వేడుకలు జరుపుకు న్నారు. అప్పటి నుండి అక్కడే ఉంటున్నా రు. ఈ క్రమంలో 12వ తేదీ చెల్లెలు సాహితితో కలిసి నిద్రపోయారు. మధ్య రాత్రి మెలకువ వచ్చిన సాహితీ పక్కన చూడగా అక్క లేకపోవడంతో అక్క ఫోన్‌కు కాల్ చేసి ఎక్కడున్నా వని అడిగారు. వేరే స్నేహితులతో మాట్లాడుతున్నా ను వెంటనే వస్తానని ఆమె చెప్పడంతో సాహితి నిద్రపోయారు. తెల్లవారుజాము సమయంలో నిఖిల్ నుండి ఫోను రావడం తో సాహితి ఫోను తీసి అడగగా మీ అక్క ఎక్కడ పడిపోయి ఉన్నారు, తీసుకెళ్లమని చెప్పి ఫోన్ కట్ చేశాడు. వెంటనే ఆదుర్దాగా బయటికి వచ్చిన సాహితి ఎదురుగా ఉన్న నిఖిల్ గది మెట్ల పైన చలనం లేకుండా రక్త గాయాలతో పడి ఉన్న మైథిలిని చూసి ఏమైందని నిఖిల్ ను ప్రశ్నించారు. ఇద్దరి మధ్య కొన్ని విషయాలలో వాదోపవాదాలు రావడంతో తానే కోపంతో మైథిలిని కత్తితో పొడిచినట్లు తెలిపాడు. వెంటనే సాహితి తన తల్లిదండ్రులతో పాటు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు నిందితుడిని అదుపులోకి

#### వేరొకరి సాన్నిహిత్యమే హత్యకు కారణమా?

మైథిలి ప్రియ, నిఖిల్ ఇద్దరూ కళాశాలలో చదువుకునే సమయం నుండి ఒకరిని ఒకరు ఇష్టపడే వారని, జీవితాంతం కలిసి ఉండాలని భావించేవారని వారి స్నేహితుల ద్వారా తెలుస్తోంది. అయితే ఉద్యోగం రావడంతో మైథిలి బెంగళూరుకు వెళ్ళినప్పటి నుండి నిఖిల్‌కు మరో జ్యోతితో సాన్నిహిత్యం ఏర్పడినట్లు సమాచారం. ఈ విషయమై అతన్ని అడిగేందుకు మైథిలియే నిఖిల్ రూమ్‌కు వెళ్లిందా? లేక నిఖిల్ స్వయాన మైథిలిని పిలిస్తే ఆమె అతని గదికి వెళ్లిందా? అనే విషయం పోలీసుల దర్యాప్తులో వెల్లడి కానుంది. కారణాలు ఏదైనా ప్రేమోన్మాది దుశ్చర్యకు భవిష్యత్తు ఉన్న యువతి బలి కావడం విచారకరం. బిడ్డల భవిష్యత్తుపై ఎన్నో ఆశలు పెట్టుకుని వారిని ఉన్నత చదువులు చదివించి మంచి స్థానంలో చూడాలనుకున్న మైథిలి తల్లిదండ్రుల కన్నీరు తుడవడం ఎవరికీ సాధ్యపడలేదు. తన బిడ్డ మరణానికి కారణమైన నిందితుడిని కఠినంగా శిక్షించాలంటూ మైథిలి తల్లి విలపిస్తూ కోరుతుండడం అందరినీ ఆవేదనకు గురిచేస్తోంది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి దర్గామిట్ట సిఐ మందా రోశయ్య కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## ఆత్మకూరు గురుకుల బాలికల పాఠశాలలో 20 మంది విద్యార్థినలకు అస్వస్థత - గురుకుల పాఠశాలను సందర్శించిన జెసి, డిఎంఅండ్‌హెచ్ఒ



**ఆత్మకూరు, సెప్టెంబరు 13, ప్రభాతవార్త :** ఆత్మకూరు పట్టణంలోని బాలికల గురుకుల పాఠశాలలో విషజ్వరాలు సోకి 20 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైనట్లు సమాచారం. ఈసంఘటనపై స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర దేవాదాయ-ధర్మాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాలతో జిల్లా అధికార యంత్రాంగం శనివారం ఆగమేఘాలపై తక్షణమే స్పందించారు. జిల్లాజాయింట్ కలెక్టర్ కార్తీక్, డిఎంఅండ్‌హెచ్ఒ సుజాత, అడిషనల్ డిఎంఅండ్‌హెచ్ఒ ఖాదర్‌వలిలు హుటాహుటిన గురుకుల పాఠశాలను సందర్శించారు. ఆత్మకూరు వైద్యశాలకు విద్యార్థులను హుటాహుటిన తరలించి వైద్యసేవలు అందించారు. సుమారు 13 మందికి వైద్యసేవలు అందిస్తున్నారు. ఒక మోస్తరుగా ఆరోగ్యంగా ఉన్న 7 మంది విద్యార్థులను వారి స్వస్థాలకు పంపినట్లు అధికారులు తెలిపారు. జెసి విద్యాలయంలోని పరిసరాలను, గదులను పరిశీలించారు. పారిశుధ్యాన్ని మెరుగుపరిచేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులకు అవసరమైన వైద్యసేవలను అందించి పౌష్టికాహారాన్ని ఇవ్వాలని ఆయన వైద్యాధికారులను, గురుకుల పాఠశాల ప్రిన్స్‌పాల్‌ను ఆదేశించారు. పాఠశాలలో విద్యార్థులపై జాగ్రత్త వహించి అప్రమత్తంగా ఉండి విద్యార్థుల ఆరోగ్యాన్ని పరిరక్షించాలని కోరారు.

# అభివృద్ధికి అడ్డుపడకుండా సహకరించండి

**- డియర్ ఛానల్ వద్ద ఆక్రమించిన మూడు ఎకరాలను ప్రభుత్వానికి అప్పగించండి**
**- దగదర్తి- బుచ్చి రోడ్డుకు అవసరమైన స్థలాన్ని రోడ్డుకు కేటాయించండి**
**- కమీషన్ లేనిదే మాలేపాటి సోదరులు పని చేయరు**
**- తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి**



**దగదర్తి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త** దగదర్తి మండలంలో జరుగుతున్న అభివృద్ధికి అడ్డుపడకుండా సహకరించాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి మాలేపాటి సోదరులకు పిలుపునిచ్చారు. శనివారం మనుబోలుపాడులోని వారి నివాసంలో జరిగిన విలేకర్ల సమావేశంలో రవికు మార్ చౌదరి మాట్లాడుతూ గత వారం రోజు లుగా డీఆర్ ఛానల్ పనులపై మాలేపాటి సోదరులు చేస్తున్న ఆరోపణలపై స్పష్టతనిచ్చారు. 2018లో డీఆర్ చానల్ టెండర్ పిలవబడగా సుబ్బనాయుడు ఆ టెండర్‌లో పాల్గొన్నారన్నారు. జగన్ ప్రభుత్వం వచ్చాక రివర్స్ టెండరింగ్‌లో 4.16 శాతం తక్కువ బిడ్ వేసి కేఎంఆర్ మధురెడ్డి పనిని తీసుకున్నారన్నారు. ఆ కాలంలో బిల్లులు రాకపోవడంతో ఉద్దేశపూర్వకంగా పనులు నిలిపివేశారని తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి కాంట్రాక్టర్‌ను పిలిపించి బిల్లులు చెల్లించే చర్యలు చేపట్టగా, అవసరమైతే స్వంత నిధులతోనైనా పనులు పూర్తి చేయాలని ఎమ్మెల్యే ముందుకు వచ్చారని వెల్లడించారు. దీంతో ఐదు నెలల్లో 85 శాతం వరకు పనులు పూర్త య్యాయన్నారు. మాలేపాటి సోదరులు ఐదు నెలల తర్వాత పనుల నాణ్యతపై అవినీతి ఆరోపణలు చేయడం అన్యాయం అని పేర్కొన్నారు. వారు కాలువ వద్ద భూముల ఆక్రమణ చేపట్టారని, 3 ఎకరాల శివాయి ఆక్రమణ చేపట్టారని సర్వే నివేదికను వెల్లడించారు. సుబ్బనా యుడు, రవీంద్ర నాయుడు కుటుంబాలు కమీషన్లతో లాభపడినట్లు రవికుమార్ ఆరోపించారు. బీఎంఆర్ ఫ్యాక్టరీ భూమి, ఇతర డీలింగ్స్‌లో డబ్బులు తీసుకున్న విషయాలు గుర్తు లేవా అని అన్నారు. దగదర్తి మండలంలో ఇప్పటికి రూ.150 కోట్ల అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, ఎమ్మెల్యే పనితీరును దెబ్బతీయాలనే ఉద్దేశంతో మాలేపాటి సోదరులు బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేస్తున్నాయని ఆరోపించారు. సొంత పట్టా భూములు అవసరం లేదని, కాలువ వద్ద ఆక్రమించిన శివాయి భూములు ఇస్తే సరిపోతుందని తెలిపారు. అంతే కాకుండా దగదర్తి- బుచ్చి రోడ్డుకు అవసరమైన పొలాన్ని రోడ్డుకు అందజేసి పోతున్న ప్రాణాలను కాపాడాలని కోరారు. ఇకపై అసభ్య పద జాలం వాడితే మాలేపాటి రవీంద్రపై తగిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో దగదర్తి మండల టీడీపీ అధ్యక్షులు అల్లం హనుమంతరావు, ప్రధాన కార్యదర్శి వింజం కొండప నాయుడు, జలదంకి శ్రీహరి నాయుడు, పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాలకొండలో లడ్డుప్రసాదాలు అందక ఇక్కట్లు



**వలేటివారిపాలెం సెప్టెంబరు 13, ప్రభాతవార్త,** మాలకొండ భక్తులకు శనివారం మధ్యాహ్నం 2గం॥ తరువాత లడ్డుప్రసాదాలు అందలేదు. ఈ మేరకు కౌంటర్ వద్ద బోర్డును ప్రదర్శించారు. దీంతో భక్తులు ఆవేదన చెందారు. వాస్తవానికి ఉదయం సూర్యోదయం నుంచి సాయంకాలం సూర్యాస్తమయం వంకు భక్తులు స్వామివారి దర్శనానికి వస్తుంటారు. ఇందులో బాగంగా శనివారం మద్యాహ్నం 12గం॥లనుంచి భక్తుల సంఖ్య గణనీయంగా పెరిగింది. సాయంకాలం 5గం॥లకపైగా భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారి దర్శనానంతరం భక్తులు లడ్డుప్రసాదాల కొరకు కౌంటర్‌వద్దకు చేరుకోగా 'లడ్డులుప్రసాదాలు అయిపోయినయి' అనే బోర్డు ఎదురైంది. దీంతో భక్తులు నిరాశానిస్పృహాలతో వెనుతిరిగారు. సుదూర ప్రాంతాలనుంచి దర్శనానికి వస్తే మద్యాహ్నం 2గంటలకే లడ్డూప్రసాదాలు అయిపోవడం ఏమిటని మదనపడ్డారు. అధికారులు అనాలోచిత, అవగాహనలేమి భక్తులపాలిట శాపమైందని పలువురు వ్యాఖ్యానించారు. ముందుచూపుతో ప్రసాదాలు భక్తులకు అందించే ఏర్పాటుచేయాల్సిన అధికారులు ఆ దిశగా ఆలోచించకపోవడంతో భక్తులు ఇబ్బందులుకు గురైనారు. ముందు ముందు ఈ సమస్య ఎదురుకాకుండా తగిన చర్యలు తీసుకోవాలని పలువురు అధికారులకు విజ్ఞప్తిచేస్తున్నారు.

## న్యాయస్థానం ఉత్తర్వులను తప్పక పాటించాలి

**- బయట వ్యక్తులకు అనుమతి లేదు**
**- బోడె రామచంద్ర యాదవ్ కరేడు గ్రామ సమావేశంలో 100 మందికి మించకుండా కార్యక్రమం జరుపుకోవాలి డి.ఎస్.పి బాలసుబ్రమణ్యం**



**కందుకూరు, సెప్టెంబర్ 13, ప్రభా తవార్త:** కరేడు గ్రామస్తులతో నేడు ఆదివారం జరిగే బోడే రామచంద్ర యా దవ్ సమావేశానికి వంద మందికి మిం చకుండా సమావేశం నిర్వహించు కోవా లని డి.ఎస్.పి బాలసుబ్రహ్మణ్యం తెలి పారు శనివారం స్థానిక డిఎస్పీ కార్యా లయంలో పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన ఉత్తర్వుల మేరకు కరేడు గ్రామ ప్రజలతో వంద మందికి మించకుండా ఉదయం 11:30 గంటల నుండి మధ్యాహ్నం ఒకటిన్నర వరకు నిర్వహించుకోవాలని బయట గ్రామస్తులు ఎవరికి సమావేశానికి అనుమతులు లేవని తెలిపారు హైకోర్టు ఉత్తర్వులను అతిక్రమించి బయట వ్యక్తులు కార్యక్రమంలో పాల్గొంటే చట్టపరమైన క్రిమినల్ చర్యలు తీసుకొబడతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు సీఐ షేక్ అన్వర్ భాష పాల్గొన్నారు

## 20 న సాధారణ సర్వసభ్య సమావేశం

**చేజర్ల సెప్టెంబర్ 13 ప్రభాతవార్త** చేజర్ల మండల ప్రజాపరిషత్ 18 వ సాధారణ సర్వసభ్య సమావేశం ఈనెల 20 వ తేది ఉదయం 11 గంటలకుమండల ప్రజాపరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో జరగునున్నట్లు ఎంపిడిఒ అమర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఈ సాధారణ సర్వసభ్య సమావేశంలో అజెండా వ్యవసాయం, వైద్య ఆరోగ్యశాఖ, ఉపాధీహామి, గృహనిర్మాణ రోడ్లు, నీటిపారుదల శాఖ తదితర శాఖలపై సమీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి ఎంపిపి, జడ్‌పిటిసి, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, అన్నిశాఖల అధికారులు తప్పకుండా హాజరు కావాలని కోరారు.

## మాలకొండ ఆదాయం రూ.9.4లక్షలు



**వలేటివారిపాలెం సెప్టెంబరు 13, ప్రభాత వార్త,** మండలంలోని మాలకొండ నందలి శ్రీమాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామివారిని శనివారం పలువురు భక్తులు దర్శించుకున్నారు. తద్వారా సా ్వమివారికి రూ.9,35,692ల మేర ఆదాయం సమకూరింది. ఆలయ ప్రధాన అర్చకులు గౌరీ నరసింహాచార్యులు భక్తులకు తీర్థప్రసాదాలు అందచేశారు. భక్తుల సందర్శనతో స్వామివారికి అష్టోత్తర పూజల వలన రూ.5,950లు, కుంకుమార్చన పూ జల ద్వారా రూ.19,400లు, వివాహాలు వలన రూ.1000 లు, తలనీ లాలు టిక్కెట్లు వలన రూ.40,500 లు, వాహనపూజల వలన రూ.2,820లు, ప్రత్యేకదర్శనం రూ.3, 55,400లు, స్థలపురాణం పుస్తకముల అమ్మకం వలన రూ.820లు, రూముల అద్దెలు ద్వారా రూ.32, 780లు, కవర్ల అమ్మకం వలన రూ.9,000 లు, అన్నదానం నిమిత్తం రూ. 2,29,446లు, లడ్డుప్రసాదం అమ్మకాల వలన రూ.2,13,,420లు విరాళాలు రూ.25,116లు చొప్పున స్వామివారికి భక్తులు సమర్పించారు.

**లడ్డుప్రసాదలు అందక ఇక్కట్లు: అయిపోయనయి:** మాలకొండ భక్తులకు శనివారం మధ్యాహ్నం 2గం॥ తరువాత లడ్డుప్రసాదాలు అందలేదు. ఈ మేరకు కౌంటర్ వద్ద బోర్డును ప్రదర్శించారు. దీంతో భక్తులు ఆవేదన చెందారు. వాస్తవానికి ఉదయం సూర్యోదయం నుంచి సాయంకాలం సూర్యాస్తమయం వరకు భక్తులు స్వామివారి దర్శనానికి వస్తుంటారు. ఇందులో బాగంగా శనివారం మద్యాహ్నం 12గం॥లనుంచి భక్తుల సంఖ్య గణనీయంగా పెరిగింది. సాయంకాలం 5గం॥లకిపైగా భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారి దర్శనానంతరం భక్తులు లడ్డుప్రసాదాల కొరకు కౌంటర్‌వద్దకు చేరుకోగా ' లడ్డులుప్రసాదాలు అయిపోయినయి' అనే బోర్డు ఎదురైంది. దీంతో భక్తులు నిరాశానిస్పృహాలతో వెనుతిరిగారు. సుదూర ప్రాంతాలనుంచి దర్శనానికి వస్తే మద్యాహ్నం 2గంటలకే లడ్డూప్రసాదాలు అయిపోవడం ఏమిటని మదనపడ్డారు. అధికారులు అనాలోచిత, అవగాహనలేమి భక్తులపాలిట శాపమైందని పలువురు వ్యాఖ్యానించారు. ముందుచూపుతో ప్రసాదాలు భక్తులకు అందించే ఏర్పాటుచేయాల్సిన అధికారులు ఆ దిశగా ఆలోచించకపోవడంతో భక్తులు ఇబ్బందులుకు గురైనారు.

# ఉద్యోగుల హక్కుల కోసం మండలిలో పోరాటం తప్పదు

**ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి హెచ్చరిక**



**నెల్లూరు రూరల్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త** ఉద్యోగులపై కూటమి ప్రభుత్వం చూపుతున్న తీరును వైయస్సార్సీపీ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ధ్వజమెత్తారు. తాడేపల్లి పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన, ఉద్యోగులను ముంచేసిన కసాయి కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఒక్క హామీని కూడా అమలు చేయలేదు అంటూ తీవ్రంగా మండిపడ్డారు. చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర అయినా ఇప్పటివరకు పీఆర్సీ కమిటీని ఏర్పాటు చేయలేదని, ఉద్యోగులు హక్కుగా పొందాల్సిన ఐఆర్, డీఏల విషయంలోనూ అన్యాయం జరుగుతోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. నాలుగు డీఏలు పెండింగ్‌లో ఉండగా, అరియర్స్ రూపంలో ఉద్యోగులకు రూ.30 వేల కోట్ల బకాయిలు చెల్లించాల్సి ఉందని గుర్తుచేశారు. ఎన్నికల్లో ఓపీఎస్ అమలు చేస్తామని గొప్పలు చెప్పుకున్న చంద్రబాబు, వచ్చాక మోసం చేశారని ఆయన ఆరోపించారు. చిన్నస్థాయి ఉద్యోగులపై కూటమి ప్రభుత్వం రాజకీయ ముద్ర వేసి వేధింపులకు గురి చేస్తోందని, నచ్చని ఉద్యోగులకు పోస్టింగులు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని పర్వతరెడ్డి విమర్శించారు. టీచర్లను యాప్‌ల పేరుతో అడుగడుగునా వేధిస్తున్నారని, డీఎస్సీతో 16 వేల టీచర్ పోస్టుల భర్తీకి మొదటి సంతకం చేసి 15 నెలలు గడిచినా ఇంకా పూర్తి కాలేదని ఆయన ఎద్దేవా చేశారు. వైయస్ జగన్ ఐదేళ్ల పాలనలో ఉద్యోగులకు చేసిన మేలు ఎవరూ వందేళ్ల పాటు అధికారంలో ఉన్నా చేయలేరని ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా 1.36 లక్షల శాశ్వత ఉద్యోగాలు ఇచ్చిన ఘనత జగన్ దేనని, కోవిడ్ వంటి క్లిష్ట పరిస్థితుల్లోనూ 12 డీఏలు అమలు చేసి ఉద్యోగులను అండగా నిలబెట్టారని గుర్తు చేశారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి 53 వేల మందికి ఉద్యోగ భద్రత కల్పించడం జగన్‌దే సాధ్యమైందన్నారు. అలాగే వీఆర్ఏలకు ప్రమోషన్లు ఇచ్చి, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఆప్కాస్ ద్వారా భద్రత కల్పించి, మహిళా ఉద్యోగులకు చైల్డ్‌కేర్ లీవ్స్ పెంచి, పదవీ విరమణ వయసును పొడిగించడం వైయస్ జగన్ తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాలని ఆయన వివరించారు. 25 వేల మందికి పైగా టీచర్లకు ప్రమోషన్లు ఇచ్చిన ఘనత కూడా జగన్‌దేనన్నారు. కానీ నేడు కూటమి ప్రభుత్వంలో ఉద్యోగుల స్థితి దయనీయంగా మారిందని, ఐవీఆర్ఎస్ కాల్స్ పేరుతో ఉద్యోగులను టార్గెట్ చేసి వేధింపులు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. పెన్షనర్లకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామన్న హామీ కూడా నెరవేరలేదని విమర్శించారు.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి బీటీఏ వెన్నుదన్ను

**- బహుజన ఉపాధ్యాయులకు భరోసా బీటీఏ- వ్యవస్థాపకులు నూకల పాటి రమణయ్య**




**ఉదయగిరి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త** ఉయదగిరి పట్టణంలోని ఏబీఎం కాంపౌండ్ నందు బహుజన టీచర్స్ అసోసియేషన్ ప్రాంతీయ సమావేశం జ్యోతి శ్రీనివాసులు అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఉదయగిరి ప్రాంతంలో సంఘాన్ని బలోపేతం చేయుటకు, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం ఈ సమావేశాన్ని నిర్వహించినట్లుగా వారు ఈ సందర్భంగా తెలియజేశారు. మొదట ముఖ్య అతిధులను కృష్ణ ప్రసాద్ సభ వేదిక మీదుగా ఆహ్వానించారు. సభ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. తర్వాత ముఖ్య అతిధులు అందరూ గౌతమ బుద్ధుడు బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలంకరణ చేసి నివాళులర్పించారు. తర్వాత గౌరవ అధ్యక్షులు చిన్నయ్య, ఉద్యమ గీతాన్ని ఆలపించి సభను ప్రారంబించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా విచ్చేసిన వ్యవస్థాపకులు నూకలపాటి రమణయ్య మాట్లాడుతూ బహుజన ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలను పరిష్కరించేందుకు బీటీఏ నిరంతరం కృషి చేస్తుందని, సంఘాన్ని బలోపేతం చేయాలని సూచించారు. రాష్ట్ర అధ్యక్షులు మోహన్ రావు మాట్లాడుతూ ఉదయగిరి ప్రాంతంలో బీటీఏ విస్తరించాల్సిన అవసరం చాలా ఎక్కువగా ఉందని, అన్ని మండలాల్లో ఉన్నటువంటి బహుజన ఉపాధ్యాయులు బీటీఏని బలోపేతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ పల్లం వేణుగోపాల్, రాష్ట్ర కోశాధికారి ఆదినారాయణ, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి మాల్యాద్రి, జిల్లా అధ్యక్షులు మణి సుబ్బు, జిల్లా ప్రధాన కార్యదర్శి మాస ప్రసాద్‌లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు లక్ష్మయ్య, రొట్టె వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శి రఘు, జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణ ప్రసాద్, గౌరవ అధ్యక్షులు చిన్నయ్య, అసోసియేట్ అధ్యక్షులు అబ్దుల్లా, మహిళా కార్యదర్శి భాగ్యమ్మ, వజ్రమ్మ రాజ్యలక్ష్మి, రాజశేఖర్ నాగేశ్వరరావు, కేశవ మూర్తి, నారాయణ, శ్రీరాములు, ఓబులేసు, చక్రపాటి, కృష్ణ, ప్రదీప్, శ్రీనివాసులు, ఎంపీ నరసింహులు, కృష్ణ, మాల్యాద్రి, వివిధ మండలాల బాధ్యులు, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సేవా పక్వాడ్ కార్యక్రమం



**ఇందుకూరుపేట, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త** నరేంద్ర మోడీ సేవాపక్వాడ్ కార్యక్రమంలో భాగంగా ఇందుకూరుపేట మండలంలో శనివారం మండల సమావేశం జరిగింది. దీనిలో భాగంగానే ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్‌కి అభినందనలు తెలియజేయడం జరిగింది. జిల్లా పక్వాడ్ రావూరు అశోక్ మాట్లాడుతూ స్వదేశీ వస్తువులను వినియోగంలోకి తీసుకురావడానికి కోరడం జరిగింది. బీజేపీ మండల అధ్యక్షులు కైలాసం శ్రీనివాసులురెడ్డి అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2వరకు సేవా కార్యక్రమాలు జరుపుతామని అన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు కాసా శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రధాని మోడీ దేశ రాజకీయాల్లోకి సేవ, పరిశుభ్రత అనే ప్రాథమిక విలువలను పరిచయం చేశారని, మోడీ నాయకత్వంలో పర్యావరణ పరిరక్షణ జరుగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల శివ ప్రసాద్, శ్రీనివాసులు, వెంకట్రావు, రామలింగయ్య, స్వామి, రమేష్‌రెడ్డి, శరత్, పండు, రఘురాంరెడ్డి, శ్రీనివాసులు, క్రియాశీలక సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఈ రెండు రైతు సేవ కేంద్రాలలో యూరియా పంపిణీ



ఉదయగిరి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త ఉదయగిరి మండల పరిధిలోని జి.చెరు వుపల్లి, బండగానిపల్లి రైతులకు సోమవారం రైతు సేవా కేంద్రాలలో యూరియా పంపిణీ చేయనున్నట్లు వ్యవసాయ సంచాలకులు పి.చెన్నారెడ్డి శనివారం తెలిపారు. ఈ రైతు సేవా కేంద్రాలకు 18 టన్నుల యూరియా వచ్చిందని పంట సాగు చేసిన రైతులకు సరఫరా చేస్తామని గడ్డి జొన్న జామాయిల్ సాగు చేసిన రైతులకు యూరియా పంపిణీ చేయడం జరగదని ఆయన పేర్కొన్నారు. రైతులు ఈ అవ కాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ఉదయగిరిలో ఎంఈఎఫ్ సభ్యత్వాలు

**ఉదయగిరి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త** మండల కేంద్ర మైన ఉదయగిరిలో శనివారం మాదిగ కులానికి చెందిన అన్ని శాఖల ఉద్యోగస్తుల సంబం ధిం చిన మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ లో సభ్యత్వాల కార్యక్రమం చురుగ్గా కొన సాగు తుంది. శనివారం ఉదయగిరిలో జిల్లా అధ్యక్షుడు కొప్పర్తి కొండ య్య ఈ సందర్భంగా మాట్లాడుతూ మాదిగ ఉద్యోగుల ఐక్యతకు వారి సమస్యల పరిష్కారానికి రెండు రాష్ట్రాలలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఈ సభ్యత్వాల కార్యక్రమం జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ పాల్గొన్నారు.

## యూటీఎఫ్ సన్నాహక సమావేశం

**ఉదయగిరి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త** ఉదయగిరి యూటీఎఫ్ కార్యాలయంలో 15వ తేదీ నుంచి నిర్వహించే రణభేరి కా ర్యక్రమానికి సంబంధించి సన్నాహక సమావేశం నిర్వహించి గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెల లు దాటుతున్న ఇంత వరకు ఉపాధ్యాయ సమ స్యలపై స్పందించడం లేదన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి ఉపాధ్యాయ సమస్యలపై వెంటనే పరిష్కరించాలని గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో గోడపత్రిక ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘాలు పాల్గొన్నాయి.

## ఈ పాస్ మిషన్లను రీప్లేస్ చేసే కార్యక్రమం



**కావలి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:** కావలి రెవెన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయ సమా వేశ మందిరం నందు శనివారం కావలి డివిజన్ పరిధిలోని కావలి, బోగోలు, దగదర్తి, అల్లూరు, జలదంకి, కలిగిరి మొత్తం 6 మండలాలకు సంభందించి 283 డీలర్స్ గాను ఈ పాస్ మిషిన్ లను రీప్లేస్ చేసే కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లై అధికారి కార్యాలయం నుండి కావలి డివిజన్ అసిస్టెంట్ సివిల్ సప్లై అధికారి జె. రవి, సి ఎస్ డిటి. ఎం విజయమ్మ, విజన్ టచ్ టెక్నికల్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు

## త్వరలో మారుమూల గ్రామాలకు సైతం 5జీ టెలికాం సేవలు

**- ఫైబర్ ద్వారా అందించే హైస్పీడ్ ఇంటర్నెట్ సేవలను వినియోగదారులు సద్వినియోగం చేసుకోండి**
**- బీఎస్ఎన్ఎల్ డిప్యూటీ జనరల్ మేనేజర్ మిట్టా శ్రీనివాసరావు**



**నెల్లూరు అగ్రికల్చర్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త** ఉమ్మడి నెల్లూరు జిల్లాలో టెలికాం సేవలను మరింత విస్తరించి మారుమూల గ్రామాలకు సైతం 5 జీ సేవలను అందించేందుకు కృషి చేస్తున్నామని, బీఎస్ఎన్ఎల్ డిప్యూటీ జీఎం మిట్టా శ్రీనివాసరావు తెలిపారు. శనివారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడారు. ప్రస్తుతం బీఎస్ఎన్ఎల్ ద్వారా ప్రజలకు 4 జీ సేవలు అందుతున్నాయని, త్వరలోనే 5 జీ సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో రానున్న ఆరు నెలల్లో టెలికాం 5జీ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. ప్రస్తుతం బీఎస్ఎన్ఎల్ ద్వారా 249 రూపాయల ప్లాన్‌ను 1 రూపాయికే అందిస్తున్నట్లు వెల్లడించారు. ఒక రూపాయితో సిమ్ తీసుకుంటే 30 రోజులు పాటు అపరిమిత కాల్స్, డైలీ 2 జీబీ డేటా, రోజు 100 ఎస్ఎంఎస్‌లు పొందవచ్చని తెలిపారు. ఈ ప్లాన్ ఈనెల 15వ తేదీతో ముగుస్తుందని వెల్లడించారు. బీఎస్ఎన్ఎల్ ఇంటర్నెట్ వినియోగదారులు అదనంగా రూ.140 చెల్లిస్తే ఇంటర్నెట్‌తో పాటు సినిమా చానెల్స్ చూసి ఆనందించవచ్చని తెలిపారు. 1 రూపాయికే అందించే (249 రూపాయల ప్లాన్) ఫ్రీడం పథకాన్ని పొడిగించమని వినియోగదారులు కోరుతున్నారని, దీనిపై పునరాలోచిస్తున్నామని తెలిపారు. ఏ నెట్‌వర్క్ లేని చోట రాష్ట్ర వ్యాప్తంగా కూడా ప్రస్తుతం 4 జీ సేవలను పూర్తి స్థాయిలో అందుబాటులోకి తెచ్చేందుకు కృషి జరుగుతుందన్నారు. రాజమండ్రి, విశాఖపట్నం, చిత్తూరు జిల్లాల్లో 4 జీ సేవలను మారుమూల గ్రామాలకు సైతం అందించే లక్ష్యంతో బీఎస్ఎన్ఎల్ సేవలు విస్తరిస్తున్నాయని తెలిపారు. అదే విధంగా ఉమ్మడి నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో కూడా ఈ సేవలు అందుబాటులోకి వస్తున్నాయని తెలిపారు. రాష్ట్రంలో సాచురేషన్ ప్రాజెక్టు కొనసాగుతుందని, ఇం దులో భాగంగా ఫైబర్ ద్వారా ఇంటర్నెట్ సేవలను విస్తరించే ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. ఇప్పటికే ఈ సేవలు అందుబాటులో ఉన్నా, ప్రస్తుతం వినియోగదారుల ఆలోచనకు తగ్గట్టుగా హైస్పీడ్ ఇంటర్నెట్ అందించే పక్రియ కొనసాగుతుందన్నారు. ప్రజలు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## దశదినకర్మలో పాల్గొన్న ఎమ్మెల్యే




**కందుకూరు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:** కందుకూరు మండలంలో నీ పలుకూరు పంచాయతీ పరిధిలోని పంటవారిపాలెం గ్రామానికి చెందిన నలదల నరసింహారావు కుమార్తె రాధ ఇటీవల మరణించారు. శనివారం వారి స్వగృహంలో జరిగిన దశదినకర్మ కార్యక్రమానికి శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు హాజరై, రాధ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా డైరీ మాజీ చైర్మన్ చల్లా శ్రీనివాసరావు, పార్టీ నాయకులు నార్నే రోశయ్య, తదితరులు పాల్గొన్నారు

## నేషనల్ జాతీయ లోక్ అదాలత్ లో 95 కేసులు పరిష్కారం



**కందుకూరు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:** కందుకూరులో శనివారం జాతీయ లోక్ అదాలత్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో 7, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో 7, అడిషనల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో 81, మొత్తం 95 సివిల్ మరియు క్రిమినల్ కేసులు కక్షిదారులు పరిష్కారం చేసుకున్నట్లు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వలేటి శ్రీధర్ నాయుడు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి యం శోభ , ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వి.వెంకటేశ్వరరావు లు మాట్లాడుతూ లోకాదలత్ రాజీ చేసుకోవడానికి కక్షిదారులకు ఒక సువర్ణ అవకాశమని తెలిపారు. ఈ లోకదాలత్ వలన కక్షిదారులకు సత్వర న్యాయం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ గవర్నమెంట్ లీడర్ బెజవాడ కృష్ణయ్య చౌదరి, న్యాయవాదులు, సాంబశివరావు, సిహెచ్ హరికృష్ణ మస్తాన్ వలి, మామిళ్ళపల్లి మల్లికార్జున, శంషుద్దీన్, లక్ష్మీనారాయణ, పాల్గొన్నారు

## కోనలో వైభవంగా పెనుశిల లక్ష్మీనృసింహుని కళ్యాణోత్సవం



**పెంచలకోన(రాపూరు), సెప్టంబరు13 ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శనివారం శ్రీ పెను శిల లక్ష్మీనరసింహ స్వామి వారి కళ్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున 4.30కి స్వా మి వారి మూలమూర్తికి అబిషేకంగోపూజ, పూలాంగి సేవ నిర్వహిం చారు. ఉదయం 9.30కి స్వామి వారి ఆస్థాన మండపంలో స్వామి వారికి ఉభయ దేవేరులైన ఆధిలక్ష్మీ, చెంచులక్ష్మీ అమ్మవార్లతో వేదపండితులు, వేద మంత్రోచ్ఛరణలతో కళ్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం స్వామి, అమ్మవార్లను తిరుచ్చిపై వుంచి తిరుచ్చిఉత్సవం నిర్వహించారు. తదుపరి స్వామి అమ్మవార్లకు సహస్ర దీపాలంకరణ మండపంలో ఊంజల్ సేవ నిర్వహించారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు కావలసిన భోజన, వసతి ఏర్పాట్లను ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో సినియర్ సహాయకుడు పాలవల్లి లక్ష్మీ నారాయణ, ఎఇ వినోద్, సిబ్బంది నరసింహా, వెంకటసుబ్బయ్య, తదితరులు పర్యవేక్షించారు. స్వామి వారి పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా ఆలయ ప్రధానార్చకులు రామయ్య స్వామి, పెంచలయ్య స్వామి, అర్చక స్వాములు గుండ్లూరు శశి స్వామి, మధు స్వామి, వర్ధన్ స్వామి, వెంకట బాలజీ స్వామి, వినోద్ స్వామి, నాగరాజు స్వామి, సాయి స్వామి తదితరులు నిర్వహించారు.



## నెల్లూరు బీసీ నేతలచే రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య దృష్టికి అప్ప సముద్రం ఘటన



**నెల్లూరు సిటీ, సెప్టెంబర్ 13, ప్రభాత వార్త:** నెల్లూరు జిల్లాలోని అప్ప సముద్రం సంఘటన గురించి రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్యకి నెల్లూరు బీసీ నేతలు కలిసి భాదితులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రతి బిడ్డకు పది లక్షలు రూపాయలు మంజూరు చేయమని, ఈ ఘటనలో గాయపడిన వారికి మెరుగైన వైద్యసేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. శనివారం వారు హైదరాబాద్‌లో రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్యని వారి నివాసం వద్ద జాతీయ బి సి సంక్షేమ సంఘం నెల్లూరు జిల్లా నాయకులు కలిసి ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు ఆయనతో మాట్లాడుతూ గత నెల 29వ తేదీ ఉదయగిరి మండలంలోని అప్ప సముద్రం గ్రామంలో జరిగిన సంఘటన గురించి తెలియచేశారు. భాదితులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రతి బిడ్డకు పది లక్షలు రూపాయలు మంజూరు చేయమని, వారికి మెరుగైన వైద్యసేవలు అందించేలా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కోరాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం నెల్లూరు జిల్లా నేతలు విన్నవించారు. దీంతో సానుకూలంగా స్పందించి ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ కి భాదితులకు న్యాయం చేయమని సిఫార్సు చేస్తూ నెల్లూరు జిల్లా కలెక్టర్‌కి లేఖ రాశారు. అలాగే రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు తో మాట్లాడి బాధితులకు తగు వైద్య సేవలు చేయించమని కోరారు. అనంతరం ఆయన జన్మదినోత్సవాన్ని పునస్కరించుకొని కేక్ కట్ చేసి వారిని సన్మానించి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అదే విధంగా ఈ సమావేశంలో నెల్లూరు జిల్లాకు సంబంధించి కొంతమంది బీసీ నాయకులకు జిల్లాస్థాయి పదవులు కేటాయించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు వై నాగేశ్వరావు యాదవ్, రాష్ట్ర ఇంచార్జ్ వై. నూకాలమ్మ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వితపు లలితారామ్ యాదవ్, జిల్లా అధ్యక్షులు సమాధి శ్రీనివాస్ యాదవ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు దువ్వూరు అరుణ యాదవ్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి రావులపల్లి వెంకట జ్యోతి యాదవ్ ,జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి డి.ఏ. లక్ష్మి యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు ఉడతా మురళి, జిల్లా మహిళా కార్యదర్శి పి. లక్ష్మి, జిల్లా యువజన అధ్యక్షులు పెయ్యల పవన్ కుమార్ యాదవ్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ప్రతిపక్షంలో యువజన విభాగమే పార్టీ బలమైన ఆయుధం : భూమన అభినయ్ రెడ్డి



**నెల్లూరు రూరల్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త** తిరుపతి సమన్వయకర్త, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ భూమన అభినయ్ రెడ్డితో నెల్లూరు జిల్లా యువజన విభాగం అధ్యక్షులు ఊటుకూరు నాగార్జున ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన మాజీ ముఖ్య మంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ చేపడుతున్న అన్ని కార్యక్రమాలలో యువజన విభాగం చురుకుగా పాల్గొనాలని సూచించారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తూ, కూటమి మోసపూరిత హామీలు, వ్యతిరేక విధానాలను పెద్ద ఎత్తున ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ప్రజావ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచిస్తూ, ప్రజలకు అండగా ఉండే ప్రతి యువజన కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ప్రతిపక్షంలో కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరినీ పార్టీ గుర్తిస్తుందని, మన ప్రియతమ నాయకుడు జగనన్న ఎల్లప్పుడూ మన వెంట ఉన్నారు అని అభినయ్ రెడ్డి ధైర్యం నింపారు. ఈ సమావేశంలో నెల్లూరు జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు ఊటుకూరు నాగార్జున, రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి సునీల్ రెడ్డి, రాష్ట్ర బూత్ కమిటీ జాయింట్ సెక్రటరీ నరేశ్ నాయుడు, కావలి యువజన విభాగం అధ్యక్షుడు చైతన్య, నగరి యువజన విభాగం అధ్యక్షుడు రాజ్ కుమార్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## తనకు ఎలాంటి సమాచారం లేదు: ఆకుల వెంకట్

కొండాపురం(కలిగిరి)**సెప్టెంబర్ 13, ప్రభాతవార్త** కొండాపురం మండల జనసేన అధ్యక్షులుగా అధిష్టానం పార్టీ తనను నియమించిందని జనసేన మండల అధ్యక్షులు ఆకుల వెంకట్ తెలిపారు. శనవారం వెంకట్ ప్రభాతవార్తతో మాట్లాడుతూ మండల పార్టీ అధ్యక్షులుగా తాను కొన సాగుతున్నాన్నారు. జనసేన ఆద్వర్యంలలో నాలుగురోజుల క్రితం కొండాపురం సెంటరులో జనసైనికుల ఆద్వర్యంలో జనసేన పార్టీ కార్యాలయాన్ని ప్రారంబించడం జరిగిందన్నారు. ఈవిషయం పార్టీ అధిష్టానానికి తెలియజేయడం జరిగిందన్నారు. పార్టీ కార్యాలయం ఆవరణంలో అబిమానులు ఏర్పాటు చేసిన తమ అదినేత పవన్‌కల్యాణ్ ఫ్లెక్సీలను కొందరు ఉద్దేశపూర్వకంగా చించి వేయడం జరిగిందన్నారు. అంతేగాక శనివారం మండల కేంద్రములో మరి యొక పార్టీ కార్యాలయాన్ని ప్రారంబించడం జరిగిందని, ఆ కార్యాలయ ప్రారంబోత్సవానికి రాష్ట్ర టిడ్కో చైర్మన్ రావడం జరిగిందన్నారు. ఇంత జరుగుతున్నా అధ్యక్షులగా తనకు ఆహ్వానం లేదని, టిడ్కోచైర్మన్ వచ్చే విషయంకూడా తనకు తెలియదని ఆకుల వెంకట్ తెలిపారు.

## కండలేరులో 45.07 టీయంసీల నీటిమట్టం



**కండలేరుడ్యాం(రాపూరు), సెప్టంబరు13ప్రభాతవార్త** మండలంలోని కండలేరు జళాశయంలో శనివారం ఉదయం నాటికి జళాశయంలో 45.07టీయంసీల నిటిమట్టం నమెదు అయినట్లు కండలేరు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అనీల్ కుమార్ తెలిపారు. సోమశిల కండలేరు వరద కాలువ ద్వారా జళాశయంలోకి 9600 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వుండగా ,జళాశయం నుండి హెడ్ రెగ్యులేటర్ ద్వారా 1640 క్యూసెక్కులు, లో లేవల్ స్ల్యూయిస్ ద్వారా 40 క్యూసెక్కులు,హైలెవల్ స్లూయిస్ ద్వారా 100 క్యూసెక్కుల చోప్పున మొత్తం 1780 క్యూసెక్కులు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఆయన తెలిపారు.

## అగ్ని ప్రమాద బాధిత కుటుంబంను పరామర్శ



**వింజమూరు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త** వింజమూరు మండలం ఊటుకూరు పంచాయతీ పరిధిలోని ఇందిరానగర్ కాలనీలో తలపల ప్రసాద్ ఇంట్లో సిలిండర్ పేలి ఇల్లు ధ్వంసం కాగా బాధిత కుటుంబాన్ని మండల తెలుగుదేశం నేతలు ఇంటికి వెళ్లి పరామర్శించారు. శనివారం దేశం నేతలు గ్రామానికి వెళ్లి ప్రసాద్ కుటుంబ సభ్యులను పరామర్శించి కొంత ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ప్రమాద సంఘటనను ఎమ్మెల్యే కాకర్ల సురేష్ దృష్టికి తీసుకువెళ్లి తగిన సహాయాన్ని అందించేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు. అలాగే నూతన గృహాన్ని మంజూరు చేయించేందుకు కృషిచేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గూడా నర్సారెడ్డి సొసైటీ చైర్మన్ చల్లా వెంకటేశ్వర్లు, మండల ఉపాధ్యక్షులు ఆనంగి రమణయ్య యాదవ్, ఏగినేని శ్రీనివాసులు, సొసైటీ డైరక్టర్ కోడూరు నాగిరెడ్డి, సీనియర్ నాయకులు వనిపెంట వెంకట సుబ్బారెడ్డి, నీలం పెరుమాళ్ళ అంకి పెద్ద సుబ్బయ్య, నూతలపాటి జయలక్ష్మీ, కాలనీ వాసులు తదితరులు ఉన్నారు.

## తాగునీటి సమస్య పరిష్కారానికి సర్పంచ్ కృషి




వింజమూరు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త వింజమూరు మం డలం ఏకిస్తీపురం పంచాయతీ పరిధిలోని చింతలపాలెం గ్రా మంలోని బీసీ కాలనీలో గత కొద్ది నెలలుగా నెలకొన్న తాగు నీటి సమస్య పరిష్కారానికి సర్పంచ్ చాట్ల రమణారెడ్డి నూతన బోరు ఏర్పాటు చేశారు. శనివారం బోరుకు మోటారును ఏర్పాటు చేశారు. బోరు వద్ద నుండి పైపులైన్ ఏర్పాటుకు జేసీబీతో పనులు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ కాలనీ తాగునీటి సమస్యకు పరిష్కారంకు తన వంతు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## పేద కుటుంబాలను దత్తత తీసుకోవడం అభినందనీయం



**కావలి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:** కావలి పట్టణం తుఫాన్ నగర్లోని సంయుక్త సేవా సంస్థ కార్యాల యంలో ఆ సంస్థ ద్వారా దాతలు దత్తత తీసుకున్న కుటుంబాలకు నెలకు సరిపడా నిత్యావసర వస్తు వులు, బియ్యం వారి పిల్లల మీద ప్రతి నెలా పోస్టాఫీసు నందు 1000 రూ నగదు జమ చేస్తున్న పాస్ పుస్తకాలను శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ సీనియర్ సభ్యులు ఎం వి ఎన్ ప్రసాద రావు, షేక్ ఖాధర్ బాషా,నేలటూరి శివప్రసాద్ రెడ్డి, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర పాల్గొని మాట్లాడారు సంయుక్త సేవా సంస్థ ద్వారా పేద కుటుంబాలను దత్తత తీసుకుని వారి జీవనానికి కావాల్సిన నిత్యావసర వస్తువులు బియ్యాన్ని ప్రతి నెలా అందజేయడమే కాకుండా వారి పిల్లల భవిష్యత్తు అవసరాల కోసం ప్రతి నెలా పోస్టాఫీసు నందు 1000 రూ నగదు జమ చేస్తున్న దాతలకు అభినందనలు తెలిపారు.పేద కుటుంబాలకు అండగా నిలిచి సేవలు అందించడం అభినందనీయం అని తెలియజేశారు పిల్లలు శ్రద్ధగా చదువుకోవాలని సహాయం అందజేస్తున్న దాతలకు, తల్లిదండ్రులకు, సంస్థకు మంచిపేరు తీసుకొని రావాలని కోరారు.

## జవహర్ భారతి కళాశాలలో టెన్నిస్ టోర్నమెంట్



**కావలి, సెప్టెంబర్13, ప్రభాతవార్త:** పులివర్తి రాఘవ నాయు డు,వెంకటసుబ్బమ్మ మెమోరియల్ సహ కారంతో ఉమ్మడి నెల్లూరు జిల్లా టెన్నిస్ డబుల్ టోర్నమెంట్ కావలి జవహర్ భారతి క్రీడా ప్రాంగణము నందు వారి కుమారులు పులివర్తి భాస్కర రావు,సోదరులు కలిపి శనివారం నిర్వహించడం జరిగింది ఈ టోర్నమెంట్ లో నెల్లూరు జిల్లా క్రీడాకారులు అందరూ పాల్గొన్నారు ఈ టోర్నమెంట్ కు విశ్వోదయ రెక్టర్ దొడ్ల వినయ్ కుమార్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు, జవహర్ భారతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుబ్రహ్మణ్యం నాయుడు అధ్యక్షతన ఈ టోర్నమెంటు నిర్వహించడం అయినది సుమారుగా 50 మంది క్రీడాకారులు ఈ టోర్నమెంటులో పాల్గొన్నారు.ఈ టోర్నమెంట్లో 40 సంవత్సరాల లోపు పురుషులు 40సంవత్సరాల నుండి 50 సంవత్సరాల వరకు 50 సంవత్సరాలు పైబడిన క్రీడాకారుల విభాగాలలో ఈ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది

## బహుముఖ ప్రజ్ఞాశాలి పురస్కారాన్ని అందుకున్న జమున



**కావలి,సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:** ఆర్ట్ ఆఫ్‌లెర్నింగ్ వారు హైదరాబాద్ లో శనివారం నిర్వహించిన తెలుగు కీర్తి కిరీటాలు అంతర్జాతీయ పురస్కారాలకు కావలి పట్టణానికి చెందిన మొగిలిశెట్టి జమున కళారంగంలో విశిష్ట సేవలను అందించినందుకు గాను బహుముఖ ప్రజ్ఞాశాలి అవార్డును స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమెను దుశ్యాలవాలతో ఘనంగా సత్కరించడం జరిగింది. అనంతరం జమునను పలువురు అభినందించడం జరిగింది.

## వసతి గృహాలను ఆకస్మిక తనిఖీ చేసిన డా. కె. స్రవంతి



**పొదలకూరు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త** మహమ్మదాపురం గ్రామంలోని వసతి గృహాలను డాక్టర్ కె. స్రవంతి సందర్శించారు. వసతి గృహములలోని అన్ని రూములను, పరిసరాలను వంటగదిని స్నానపు గదులను, బాత్రూములు సందర్శించి వార్డెన్‌కి అన్ని హైజినిక్‌గా ఉండాలని కొన్ని సూచనలు ఇచ్చారు. అనంతరం పిల్లలను పరీక్షించి వారికి సీజనల్ వ్యాధుల, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన కల్పించినారు. పిల్లలకు మందులు అందజేసారు. త్రాగునీరు పరీక్ష నిమిత్తం సేకరించారు. ఆర్వో వాటర్‌ను తాగవలసినదిగా సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## దగదర్తి మండలంలో వర్షం.. నీట మునిగిన వరి పైర్లు




**దగదర్తి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త** దగదర్తి మండల ప్రాంతంలో కురిసిన వర్షాలకు అక్కడక్కడ వరి పంటనీటి మునిగింది. వరి పంట చేతికి వచ్చే సమయానికి వర్షం కురవడంతో కష్టపడి పండించిన పంట నీటిమునిగి రైతులని నష్టపడేలా చేసింది. అధికారులు స్పందించి ఆదుకోవాలని అన్నదాతలు కోరుతున్నారు.

## శాంతి భద్రతలపై సీఐ కీలక సూచనలు



**ఉదయగిరి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త** ఉదయగిరి నియోజకవర్గ పరిధిలోని ప్రజలకు సూచనలు శాంతి భద్రతలపై ఉదయగిరి సర్కిల్ పరిధిలోని నాలుగు పోలీసు స్టేషన్‌ల పరిధిలో సీఐఎన్ వెంకట్రావు కీలక సూచనలు చేశారు. ఇటీవల వరికుంటపాడు జరిగిన విషయం అయితేనేమి అపసముద్రం ప్రాంతాలలో జరిగిన ఘటనలు అయితేనేమి ఉదహరిస్తూ జిల్లా వ్యాప్తంగా 30 యాక్ట్‌తో పాటు ప్రధానంగా అప్పసముద్రం గ్రామంలో 163 బీఎన్ఎస్ఎస్ ఐపీసీ 144 అమలులో ఉన్నట్లు తెలిపారు. ఈ విషయాన్ని ప్రజా ప్రతినిధులు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రజలు గమనించాలని సూచించారు.

## బీజేపీ మండల పార్టీ సమావేశం



బిట్రగుంట సెప్టెంబర్ 13 ప్రభాతవార్త: భారతీయ జనతా పార్టీ బోగోలు మండల సమావేశం శనివారం నిర్వహించారు ఈ సమావేశం యొక్క ముఖ్య ఉద్దేశంగురించి నేతలు మాట్లాడుతూ పార్టీ బలోపేతం ,జీఎస్టీ టాక్స్ తగ్గించినందున ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి మండల పార్టీ కార్యాలయంలోపాలాభిషేకం నిర్వహించారు.ఈ సమావేశంలో మండల అధ్యక్షులు వీరాల శ్రీనివాస్ యాదవ్ మరియు, నూకసాని శ్రీనివాస్ యాదవ్, సి వి సి సత్యం, మామిడి వెంకటేశ్వర్లు , గూపి కృష్ణ యాదవ్,పోలయ్యగుర్రం వెంకటేశ్వర్లు గోవిందరాజు, సూర్యం, రాచూరి కిషోర్ , సుధాకర్, కొండయ్య సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## శని చక్రవర్తికి విశేష పూజలు

**విడవలూరు, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:** మండలంలోని ముదివర్తి గ్రామం పెన్నా నది ఒడ్డున వెలసియున్న శని చక్రవర్తికి శనివారం విశేష పూజలు నిర్వహించారు. సందర్భంగా స్వామివారికి ఉదయం అభిషేకాలు, అర్చనలు,హోమాలు, గోపూజ కార్యక్రమాలు చేశారు. పరిసర ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వారి మొక్కలు తీర్చుకున్నారు. స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాలకు ఉభయకర్తలుగా ఆలయ సేవకులు, వ్యవస్థాపకులు ఆర్కే టి పరమేశ్వర్ రెడ్డి వ్యవహరించారు.

## ఆత్మకూరు గురుకుల పాఠశాలలో విషజ్వరాలపై తక్షణ చర్యలకు మంత్రి ఆనం ఆదేశం

**- జిల్లా కలెక్టర్, అధికారులతో గ్రూప్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన మంత్రి ఆనం రామనారాయణరెడ్డి**
**- మంత్రి ఆనం ఆదేశాలతో అప్రమత్తమైన జిల్లా యంత్రాంగం.. ఆత్మకూరుకు కదిలిన వైద్య బృందాలు**
**- జిల్లా వ్యాప్తంగా విద్యాలయాల్లో ఎటువంటి వర్షాకాల వ్యాధులు ప్రబలకుండా పిల్లల ఆరోగ్యం పట్ల ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి ఆనం ఆదేశం**



**నెల్లూరు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త –వైద్యం** ఆత్మకూరు బాలికల గురుకుల పాఠశాలలో విష జ్వరాల కలకలంపై రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తక్షణమే స్పందించారు. విష జ్వరాల సమాచారం తెలియగానే మంత్రి అధికారులను అప్రమత్తం చేసి విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలు అందేలా ఆదేశించారు. ఆత్మకూరు గురుకుల పాఠశాల ఘటనపై నెల్లూరులోని క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, అన్ని స్థాయిల అధికారులతో మంత్రి అత్యవసరంగా గ్రూపు టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి చేపట్టాల్సిన చర్యలపై సూచనలు, ఆదేశాలిచ్చారు. మంత్రి ఆనం ఆదేశాలతో సమాయత్తమైన వైద్యారోగ్య, రెవెన్యూ,పోలీసు అధికారులు ఆత్మకూరు గురుకుల పాఠశాలకు తరలివెళ్లి ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తున్నారు. ఏ ఒక్క విద్యార్థికి కూడా ఇబ్బంది కలగకుండా చూడాలని మంత్రి ఆనం అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. వైద్యులు జ్వరాల భారిన పడిన విద్యార్థినులకు సమీపంలో ఉండే జిల్లా వైద్యశాలకు తరలించి తక్షణ వైద్యసేవలు అందిస్తున్నారు. ప్రస్తుతం జ్వరాల భారినపడిన విద్యార్థినుల ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు సమాచారం. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా జిల్లాలోని అన్ని గురుకుల పాఠశాలలు, హాస్టళ్లలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ స్వచ్ఛమైన తాగునీటిని విద్యార్థులకు అందించాలని సూచించారు. విద్యార్థులకు అందించే ఆహారం విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థుల విషయంలో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి ఆనం హెచ్చరించారు. జిల్లా రెవెన్యూ అధికారి, ఎస్ఈ/ ఆర్‌డబ్ల్యూ ఎస్ఈ/ పబ్లిక్ హెల్త్ డీడీ/ సోషల్ వెల్ఫేర్ పీవో/ఐటీడీఏ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్/ డీసీఓ రెసిడెన్షియల్ స్కూల్, డీఈఓ/ డీఎస్పీ/ ఆత్మకూరు, ఆర్డీఓ/ ఆత్మకూరు, పలు విద్యాలయాల ప్రిన్సిపల్స్‌తో పాటు ఆత్మకూరులోని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆత్మకూరు మున్సిపల్ కమీషనర్, స్థానిక అధికారులకు ఈ టెలికాన్ఫరెన్స్ ద్వారా మంత్రి ఆనం సూచనలు జారీ చేశారు. స్థానిక ఎన్‌డీఏ కూటమి నేతలు, మున్సిపల్ చైర్ పర్సన్, పలువురు కౌన్సిలర్లు సహాయక చర్యల్లో పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌లో 139 కేసులు పరిష్కారం



**కోవూరు, సెప్టెంబరు 13 ప్రభాతవార్త :** కోవూరులోని కోర్టు ప్రాంగణంలో శనివారం నిర్వహించిన జాతీయ మెగా లోక్ అదాలత్‌లో మొత్తం139 కేసులు పరిష్కారం అయ్యాయి. అందులో క్రిమినల్ , సివిల్ కేసులు కలిపి 90 పరిష్కారం కాగా.. వివిధ బ్యాంకులకు సంబంధించిన 31 కేసులు కూడా పరిష్కారమయ్యాయి. బీఎస్ఎన్ఎల్ కేసులు 18 పరిష్కారం అయ్యాయి. దీనికి సంబంధించి 10,36840 రూపాయలు సెటిల్‌మెంట్ కావడం జరిగింది., ఈ మెగా లోక్ అదాలత్‌లో సీనియర్ సివిల్ జడ్జి పి. చైతన్య, నెల్లూరు ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి, కోవూరు లోక్ అదాలత్ ఏజేఎంఎఫ్‌సీ కోర్టు ఇన్‌చార్జి జడ్జి పి. భరద్వాజ్, కోవూరు స్పెషల్ జుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ ఐ. కృష్ణయ్య, లోక్ అదాలత్ సభ్యులు వి. రాంబాబు, పి. వీరేంద్ర, బార్ అసోసియేషన్ అధ్యక్షులు, న్యాయవాదులు, బ్యాంక్ అధికారులు, పోలీస్ శాఖ అధికారులు, కోర్టు సిబ్బంది, బీఎస్ఎన్ఎల్ ఎస్‌బీఐ, పంజాబ్ నేషనల్ బ్యాంక్, యూనియన్ బ్యాంక్ సంబంధిత బ్యాంక్ మేనేజర్లు, ఫీల్డ్ ఆఫీసర్లు ఉన్నారు.

## 15 నుంచి ప్రత్యేక ఆధార్ క్యాంపులు



**కోవూరు, సెప్టెంబరు13 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని పంచాయతీల్లో ఈ నెల 15వ తేది నుంచి 20వ తేది వరకు గిరిజన కులానికి సంబంధించిన వారికి మాత్రమే ఆధార్ స్పెషల్ క్యాంపులను నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఎంపీడీవో శ్రీహరిరెడ్డి తెలిపారు. ఈ మేరకు శనివారం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 15వ తేదిన వేగూరు గ్రామ పంచాయతీ కార్యా లయంలో ఆధార్ స్పెషల్ క్యాంపులను నిర్వహించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా 16వ తేది చెర్లో పాలెం గ్రామ పంచాయతీ కార్యాలయంలోనూ, మోడేగుంట పంచాయతీ కార్యాలయంలో, 17వ తేది ఇనమడుగు పంచాయతీ కార్యాలయంలో, 18వ తేది పాటూరు పంచాయతీ కార్యాలయంలో, 19వ తేది గంగవరం పంచాయతీ కార్యాలయంలో. పోతిరెడ్డిపాలెం పంచాయతీ కార్యాలయంలో, 20వ తేది కోవూరు మండల పరిషత్ కార్యాలయంలో, పడుగుపాడు పంచాయతీ కార్యాలయంలో ఈ ఆధార్ క్యాంపులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి పంచాయతీలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ ఆధార్ స్పెషల్ క్యాంపులు ఉంటాయని , ఈ క్యాంపుల్లో అపుడే పుట్టిన బిడ్డ నుంచి 6 సంవత్సరాల వయస్సుగల చిన్నారులకు , జనన ధృవీకరణ పత్రంలో పేరు ఉన్న వారికి కొత్తగా ఆధార్ చేయడం, 6 సంవత్సరాల పైబడిన వారికి డొమిసిల్ సర్టిఫికేట్ ద్వారా ఇంతవరకు ఆధార్‌కార్డు తీసుకోని వారికి కూడా కొత్తగా ఆధార్ కార్డులు నమోదు చేయడం జరుగు తుందన్నారు. గతంలో ఆధార్ కార్డులు ఉండి ప్రస్తుతం పోగొట్టుకున్న వారికి కూడా ఆధార్ కార్డులు ఇవ్వడం జరుగుతుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని అన్ని పంచాయతీల కార్యదర్శులు, గ్రామ సచివాలయ వెల్ఫేర్, డిజిటల్ సహాయకులు, మహిళా పోలీసులు, వారి వారి ఏరియాల్లో గిరిజనులకు అవగాహన కల్పించి క్యాంపులు విజయవంతం అయ్యేలా తగు చొరవ తీసుకోవాలన్నారు.

## వైభవంగా పల్లకి సేవ



**కోవూరు, సెప్టెంబరు13 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కోదండరామ స్వామి దేవస్థానంలో శనివారం ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంతాచార్యుల ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధ లతో నిర్వహించారు. అనంతరం స్వామి వారికి నాగవల్లి పత్రాలతో ప్రత్యేక పూజ లుచేపట్టారు. పల్లకి సేవ కార్యక్రమాన్ని కన్నులపండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ జక్కంరెడ్డి కృష్ణారెడ్డి, ఆలయ మాజీ చైర్మన్ పోలుదాసు వెంకటేశ్వర్లు, భక్తులు ఉన్నారు.

## వసతి గృహంలో వైద్య శిబిరం



**వింజమూరు, సెప్టెంబర్ 13, ప్రభాత వార్త** వింజమూరులోని సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహంలో శనివారం చాకలికొండ ప్రాధమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి మురళీధర్ ఆధ్వర్యంలో వైద్యా ఆరోగ్య శాఖ ద్వారా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించి బాలికలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్య పరీక్షల్లో ముగ్గురు బాలికలను పరీక్షించగా వారిలో ఒకరు గుండె సంబంధిత సమస్య ఉన్న ట్లు గుర్తించారు. ప్రభుత్వం వైద్యశాల లోని కార్డియాలజిస్టు ద్వారా పరీక్షలు చేయించాల్సి ఉందని ఆయన తెలిపారు. ఆ బాలిక రక్త నమూనాలను సేకరించి స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు నిర్వహించి గుండె వ్యాధి లక్షణాలు ఉన్నట్లు నిర్ధా రించినట్లు వైద్యాధికారి తెలిపారు. మరికొన్ని వైద్య పరీక్షలు నిర్వహించి పూర్తిగా నిర్ధారించడం జరు గుతుందన్నారు. మరికొందరు విద్యార్థినిలకు రక్తహీనత కలిగి ఉన్నారు. వారికి అవసరమైన మందులు అం దించారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ అధికారిణి భారతి, వైద్య సిబ్బంది చిన్నయ్య, విద్యార్థినీలు తదితరులు ఉన్నారు.

